


మాదాపూర్ డివిజన్ పరిధిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీ



టీఎన్జీఓ కాలనీలో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, నాయకులు

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

రాయదుర్గం: శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ,శేరిలింగంపల్లి ఎన్నికల ఇన్‌చార్జీ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ఖాజాగూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీజేపీ గచ్చిబౌలి డివిజన్ కార్యదర్శి ఎస్ విజయకుమార్, ఎస్ వినయ్‌కుమార్‌లు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో కొత్త, పాత కలయికతో సమిష్టిగా పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు దారుగుపల్లి నరేష్, శామ్లెట్ శ్రీనివాస్, రాజు, త్రివేష్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీఓ కాలనీలో ప్రచారం

గచ్చిబౌలి డివిజన్ టీఎన్జీఓ కాలనీలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని పార్టీ కరపత్రాలను అందించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గణేష్ ముదిరాజ్, రాజు నాయక్, సత్యనారాయణ, నరేష్ ,చెన్నంరాజు, జంగయ్య యాదవ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ గరిష్ఠ పరిమితి రూ.15 లక్షలు పెంపు

మాదాపూర్: మాదాపూర్ డివిజన్‌లోని చంద్రనాయక్ తండా, సర్వే ఆఫ్ ఇండియా, అయ్యప్పసొసైటీ, సాయినగర్, మెగాహిల్స్, హరిజనబస్తీ, అరుణోదయ కాలనీలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులతో కలసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతికి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉందని తెలిపారు.

యువత మద్దతు బీఆర్ఎస్‌కే..

హఫీజ్‌పేట్: యువత మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉందని చందానగర్ కార్పొరేటర్ మంజులా రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.బీజేపీకి చెందిన శేరిలింగంపల్లి అసెంబ్లీ ఆర్‌టీఐ కన్వీనర్ వంశీకృష్ణ, అతని అనుచరులు చందానగర్‌లో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి బీఆర్ఎస్ కండువాలను కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు రాఘవరావు, రఘుపతి రెడ్డి, రవీందర్‌రావు, లక్ష్మీనారాయణగౌడ్, జనార్దన్ రెడ్డి, గురుచరణ్‌దూబే, పులిపాటి నాగరాజు, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లేష్, ప్రవీణ్, వెంకట్‌రావు, అక్బర్‌ఖాన్,రాజశేఖర్ పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయం ప్రారంభం

చందానగర్ డివిజన్ అమీన్‌పూర్ రోడ్డులో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని కార్పొరేటర్ మంజులారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. బీఆర్ఎస్‌ను మరోసా గెలిపిస్తే శేరిలింగంపల్లిని మరింత అభివృద్ధి చేస్తారన్నారు.



కొండాపూర్ డివిజన్‌లో.. చేరికలు

మహిళల సంక్షేమానికి పెద్ద పీట

శేరిలింగంపల్లి: తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం శేరిలింగంపల్లి విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షులు రవియాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ చేరిన మహిళలకు కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రాజుయాదవ్, గౌరవాధ్యక్షులు వీరేశంగౌడ్, మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్, రాజేశ్వరమ్మ, నాయకులు కటిక రామచందర్, లక్ష్మణ్‌యాదవ్, గోపాల్‌యాదవ్, దివాకర్ రెడ్డి, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓటేయాలి..

గచ్చిబౌలి: కొండాపూర్ డివిజన్‌కు చెందిన పలువురు యువకులకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు గాంధీ. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని, ఓట్ల కోసం వచ్చి చెప్పే మాయమాటలను నమ్మవద్దని సూచించారు.



మియాపూర్‌లో ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రచారం

కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అఖిల్ పటేల్, ఇబ్రహీం, సలీం, ఇమ్రాన్, అస్లాం, షేక్‌మసూద్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయం అందించాలి

మియాపూర్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎన్‌క్లేవ్, నీలిమ గ్రీన్స్, రాధామాధవ్ అపార్ట్‌మెంట్‌లలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గాంధీకి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు.

అవినీతికి కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ



గుమ్మడిదల మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): 11 సార్లు రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ అవినీతికి, అరాచకాలకు నిదర్శనంగా నిలిచిందని బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లి, నల్లవల్లి, మంబాపూర్, రామిరెడ్డి బావి, వీరన్నగూడెం, మొల్లగూడెం, కానుకుంట అనంతారం గ్రామాల్లో శుక్రవారం రోడ్ షో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ 11 సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ అవినీతికి కేరాఫ్‌గా నిలిచిందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రైతు రుణ మాఫీ తదితర సంక్షేమ పథకాల్లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందన్నారు. లక్ష రూపాయల నిధుల కోసం సంవత్సరాల తరబడి కార్యాలయాలు చుట్టూ చెప్పులరిగేవిధంగా తిరిగే పరిస్థితులు ఉండేవన్నారు. వికేంద్రీకరణలో భాగంగా గుమ్మడిదల మండలాన్ని ఏర్పాటు చేసి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశామన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సీఎస్ఆర్ సొంత నిధులతో మౌలిక సదుపాయాలతో పాటు గుడులు, బడులు, మసీదులు చర్చిలతో పాటు మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేశామని తెలిపారు. కారు గుర్తుపై ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, వైస్‌ఎంపీపీ నక్కా మంజుల వెంకటేష్‌గౌడ్, పార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు భారీ షాక్..

రామచంద్రాపురం(పటాన్‌చెరు): నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో చేరికల జోరు కొనసాగుతోంది. తాజాగా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు ఖానాపురం మోహన్‌రెడ్డి, రత్నం, సీనియర్ నాయకులు వడ్డే నరసింహ, పెంటయ్య, సత్యనారాయణ, గంగారాం తదితరులు బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి, వైస్‌చైర్మన్ రాములుగౌడ్, పార్టీ అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి..

పటాన్‌చెరు టౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ అన్నారు. పటాన్‌చెరు పట్టణంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అఫ్జల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'అభివృద్ధికి కేరాఫ్ పటాన్‌చెరు'..

అభివృద్ధికి కేరాఫ్‌గా పటాన్‌చెరు నియోజకవర్గం నిలిచిందని పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ నేత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. పటాన్‌చెరు మండల పరిధిలోని ముత్తంగి సర్పంచ్ ఉపేందర్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.




లింగంపల్లిలో బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అభ్యర్థి ఎం.రవికుమార్‌యాదవ్, మహిళను ఓటు అడుగుతున్న రవికుమార్‌యాదవ్

ఐటీ హబ్‌లో కాషాయ జెండా ఎగురవేస్తాం

- శేరిలింగంపల్లిలో బీజేపీకి తిరుగులేదు
- పార్టీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్



రాయదుర్గంలో బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ ప్రచారం

రాయదుర్గం: ఐటీ హబ్‌లో కాషాయ జెండా ఎగురవేస్తామని, ప్రజల ఆదరణ చూస్తుంటే శేరిలింగంపల్లిలో బీజేపీకి తిరుగులేదని పార్టీ అభ్యర్థి ఎం రవి కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, నాయకులు బీజేపీ కరపత్రాలను అందిస్తూ బీజేపీకి ఓటు వేయాలని కోరారు. అనంతరం రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి సాగాలంటే బీజేపీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రణాళికాబద్ధంగా శేరిలింగంపల్లిని అభివృద్ధి చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని, భూకబ్జాలు చేశారన్నారు.గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచి జరగాలనే ఎజెండాతో ముందుకొచ్చిన రవికుమార్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణముదిరాజ్, సురేష్, మహేందర్‌గౌడ్, శ్రీనివాస్‌చారి, నరేందర్‌ముదిరాజ్, విజయ్‌రాజు, సురేంద్రముదిరాజ్, అశోక్‌ముదిరాజ్, దయాకర్, తిరుపతి, రాఘవేంద్ర, శివగౌడ్, నరేందర్‌యాదవ్, కృష్ణయాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టెలికామ్‌నగర్‌లో ప్రచారం

గచ్చిబౌలి డివిజన్ టెలికామ్‌నగర్ కాలనీలో నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. నాయకులు రవీందర్‌రెడ్డి, మురళి, దినేష్‌యాదవ్, వెంకటేష్, రవి, వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు ఇంటింటికి వెళ్లి బీజేపీ కరపత్రాలను పంపిణీ చేస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

లింగంపల్లిలో ప్రచారం..

శేరిలింగంపల్లి: భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని శేరిలింగంపల్లి ఆ పార్టీ అభ్యర్థి ఎం.రవికుమార్‌యాదవ్ తెలిపారు. లింగంపల్లిలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే ఎం.భిక్షపతియాదవ్ హయాంలో చేసిన అభివృద్ధే తప్ప మరేం జరగలేదన్నారు.

వివేకానందనగర్ డివిజన్‌లో...

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నానాటికీ భారతీయ జనతా పార్టీకి మంచి స్పందన లభిస్తోందని ఆ పార్టీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్ తెలిపారు. వివేకానందనగర్ డివిజన్ కమల ప్రసన్ననగర్, వెంకటేశ్వరనగర్, బాగ్ అమీర్ నుంచి అనేక మంది యువకులు, మహిళలు శుక్రవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి, మరోవక్క దేశం కోసం తీసుకుంటున్న సంచలన నిర్ణయాలకు ఆకర్షితులై అనేక మంది పార్టీలో చేరుతున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షమానికి ఎప్పుడు కట్టుబడి ఉంటానని మీ ఆశీర్వాదం కావాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

రాజారాం కాలనీలో..

హఫీజ్‌పేట్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని రాజారాం కాలనీలోని వివిధ పార్టీల యువకులు, కాలనీవాసులు శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఎం.రవికుమార్ యాదవ్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు.

దుర్గం చెరువు పార్కు వద్ద..

మాదాపూర్: కొండాపూర్ డివిజన్ పరిధిలో శుక్రవారం బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ దుర్గం చెరువు పార్కు వద్ద వాకర్స్‌ను కలుస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. బీజేపీ పథకాలను వివరించారు. ఈనెల 30వ తేదీ జరగనున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



రాయదుర్గంలో ఇంటింటి ప్రచారం



రవికుమార్‌యాదవ్ సమక్షంలో బీజేపీలో చేరిన యువకులు

ప్రతి ఇంటికి ఆరు పథకాలు అందజేస్తాం

కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్



వివేకానందనగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

కూకట్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఆరు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. వివేకానందనగర్ డివిజన్ రామకృష్ణనగర్, హనుమాన్‌నగర్, ఆర్‌పి కాలనీలో శుక్రవారం ఇంటింటి ప్రచారంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావుతో కలిసి జగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు. కాలనీలవాసులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ పదేళ్ల పాలన అంతం చేయాలని, అవినీతి కుటుంబాన్ని తరిమికొట్టాలన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఇచ్చిందని, ప్రతి ఇంటికి అందాయన్నారు. పి. జనార్ధన్‌రెడ్డి, వైయస్.రాజశేఖర్‌రెడ్డిలు సొంతింటి కల నెరవేర్చారన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇల్లు లేని వారికి సొంత ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం 54 లక్షల రూపాయల సహాయం, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, మహాలక్ష్మీ పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు 2500, గ్యాస్ 500లకు,ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసా క్రింద ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు 12 వేల, వరి పంటకు 500 బోనస్, గృహజ్యోతి పథకం ప్రతి కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్ ఉచిత కరెంటు ఇస్తామన్నారు. అందరికీ న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కపిల్ రాజ్, ఏకాంత్ గౌడ్, యాదగిరి, విద్యాకల్పన గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పక్కాగా పథకాల అమలు..

మియాపూర్ : కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్ర యువత భవిష్యత్తు మెరుగుపడుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మియాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలు, అపార్ట్‌మెంట్‌లలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరించి హస్తం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మియాపూర్‌లోని మక్తమహబూబ్‌పేట గ్రామంలో పలువురు యువకులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ , సీపీఎం నాయకులు పాల్గొన్నారు.



సుదర్శన్‌నగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న హారిక, కుమారుడు వైభవ్‌కృష్ణ



మియాపూర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ తదితరులు

సుదర్శన్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం

శేరిలింగంపల్లి: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సుదర్శన్‌నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన కుమారుడు వైభవ్‌కృష్ణ, కుమార్తె హారిక, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రాలను పంపిణీ చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ అవకాశం ఇవ్వాలన్నారు.అన్ని వర్గాల నుంచి మంచి స్పందన వస్తోందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా నాగులచవితి



రాయదుర్గం: నాగుల చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందిరానగర్‌లోని ఇంటర్నేషనల్ శ్రీహనుమాన్ ధామ్ ఆశ్రమం ఆలయంలో మహిళలు పూజ చేశారు. అనంతరం పుట్టల్లో పాలు పోశారు. శివుడిని దర్శించుకున్నారు.

8వ బెటాలియన్‌లో 'మిత్ర షేర్ అండ్ షైన్'

గచ్చిబౌలి: ప్రణాళికతో ముందుకు సాగాలని టీఎస్ఎస్‌పీ 8వ బెటాలియన్ కమాండెంట్ సి.సన్నీ తెలిపారు. శుక్రవారం కొండాపూర్ 8వ బెటాలియన్‌లో మిత్ర షేర్ అండ్ షైన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ ఆర్థికంగా ఎదగడానికి ఎలాంటి ప్రణాళికలు అవసరం, ఆశావాదం, కృతజ్ఞతా భావం తదితర విషయాలపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమాండెంట్లు దేవిదాసు రాథోడ్, రెహమాన్,నర్సింహ్మా స్వామి, సత్యనారాయణ, నారాయణ దాసు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసోత్సవాలు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ ఫేజ్ 2లోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. 19వ తేదీ ఆదివారం ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 6 గంటలకు మహాగణపతి పూజ, పుణ్యాహవచనము, రక్షాబంధనం, అఖండ దీపస్థాపన, ఉదయం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నపూజ నిర్వహిస్తారు. ఉదయం 11 గంటలకు భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి కళ్యాణం, సీతారామ చంద్రస్వామి శాంతి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

హెచ్‌సీయూ-ధర్మవన నేచర్ ఆర్క్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం



ఒప్పందం చేసుకున్న ఇరు సంస్థల ప్రతినిధులు

రాయదుర్గం: ధర్మవన నేచర్ ఆర్క్ ఫౌండేషన్‌తో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ శుక్రవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. భారతదేశంలో అరుదైన, అంతరించిపోతున్న మొక్కలు, జంతువుల సంరక్షణకు అంకితం చేయబడిన ఒక ఎన్‌జీఓ ప్రత్యేకించి హైదరాబాద్‌లో భాగమైన తూర్పు కనుమ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టడానికి ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. జీవావరణశాస్త్రం, జీవవైవిధ్య పరిరక్షణపై పరిశోధన సహకారం కోసం ఒప్పందం జరిగింది. ధర్మవన నేచర్ ఆర్క్ తెలంగాణలోని యాదాద్రి-భువనగిరి జిల్లాలో 400 ఎకరాల విస్తీర్ణంలో నెలకొంది. కార్యక్రమంలో హెచ్‌సీయూ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్‌నిగమ్, లైఫ్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎన్ శివకుమార్, ప్లాంట్ సైన్సెస్ విభాగం హెడ్ ప్రొఫెసర్ ఎస్ రాజగోపాల్, ప్రొఫెసర్ డాక్టర్ సిద్ధార్థన్, సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.